# బీఆర్ఎస్ ప్రభుత్వం గెలుపు ఖాయం

## ప్రతిభా పురస్కారాలు ప్రదానం



పురస్కార గ్రహీతలతో జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. వేణుగోపాలాచారి

ముషీరాబాద్, అక్టోబర్ 24: కళా దర్బార్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ సినీ నటుడు సుమన్, పలువురు గాయనీ, గాయకులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ వేణుగోపాలాచారి ముఖ్య అతిథిగా పాల్గొని నటుడు సుమన్‌ను ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. అదేవిధంగా గాయనీ గాయకులు మోహనకృష్ణ, రామాచారి, సురేఖ, శశికళ, విశ్వనాథ్, పద్మశ్రీ తదితరులు ప్రతిభా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శ్రీధర్, నరేంద్రకుమార్, సంస్థ స్థాపకుడు పొత్తూరి రంగారావు, వెంకటేశ్వర రావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ..



అల్పాహారం పంపిణీ చేస్తున్న నిధిన్, మోజస్, దామోదర్‌రెడ్డి

చిక్కడపల్లి,అక్టోబర్ 24 : బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ జన్మదినం సందర్భంగా రాంనగర్ డివిజన్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నిధిన్ ఆధ్వర్యంలో మంగళవారం బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావులు పాటి మోజస్, మన్నె దామోదర్‌రెడ్డి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగభూషణం, ఆర్. వివేక్, జయదేవ్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం..



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత కిరణ్‌కుమార్

చిక్కడపల్లి, అక్టోబర్ 24 : ముషీరాబాద్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ భారీ మెజార్టీతో గెలవడంతో పాటు, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు బత్తుల కిరణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ భారీ మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ మంగళవారం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే గోపాల్‌ను మరోసారి ఎమ్మెల్యేగా ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ దూబే, శ్యామ్‌రావు, రాధేశాం పాల్గొన్నారు.

**● ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ముషీరాబాద్/ చిక్కడపల్లి,అక్టోబర్ 24 : అమ్మవారి కృపతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం తథ్యమన్నారు. నగరంలో ప్రసిద్ధి గాంచిన చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రాగణంలోని శ్రీ భువనేశ్వరీదేవి(పార్వతీదేవి)అమ్మవారి దేవాలయంలో మంగళవారం నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటూ పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం, ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మ కమిటీ సభ్యులు టి. రామకృష్ణ, డాక్టర్ కె. రమణ, మురికి గణేశ్ పాల్గొన్నారు.



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

**అష్టలక్ష్మీ దేవాలయంలో ..** చిక్కడపల్లి వివేక్‌నగర శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. దేవాలయం నిర్వాహకులు కాజ పూర్ణచందర్ శర్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



రామాలయంలో జరిగిన పూర్ణాహుతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

**బీఆర్ఎస్ నేతల అలయ్ బలయ్..**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాంనగర్ రామాలయం, పార్శిగుట్ట రోడ్డులో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం అమ్మవార్లను భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. అంతకు ముందు రాంనగర్ రామాలయంలో వేదపండితులు భక్తజన సందోహం నడుమ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఠా జయసింహ, ఆలయ కమిటీ చైర్మన్ డి.రవియాదవ్, సభ్యులు ఎ.శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, నాయకులు వి.సుధాకర్‌గుప్త, ముప్పకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**రాంనగర్ ఈ సేవా వద్ద ..**

అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ ఈ సేవా వద్ద దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నేతలు మంగళవారం అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు.



అలయ్ బలయ్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేత ప్రశాంత్ తదితరులు



మంగళవారం గోల్డెన్ టవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా పండుగ సంబురాల్లో పాల్గొన్న తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు జితేందర్‌రావు సతీమణి రేణుక తదితరులు



దుర్గా దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు